# నల్లగొండ పునర్నిర్మాణానికి మళ్లీ దీవించండి

- కడుపు నింపే కేసీఆర్ కావాలో.. కడుపు కొట్టే కాంగ్రెస్ కావాలో ఆలోచించండి
- నల్లగొండ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి
- నిరాడబరంగా నామినేషన్ దాఖలు



బీఆర్ఎస్‌లో చేరిన కనగల్ మండల నాయకులతో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నీలగిరి, నవంబర్ 9 : ఎన్నో ఏండ్లుగా అభివృద్ధికి దూరంగా ఉన్న నల్లగొండ ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాటలో పయనిస్తున్నదని, నల్లగొండ పునర్నిర్మాణానికి ప్రజలంతా ఆలోచన చేసి మళ్లీ దీవించి, తనను మరోసారి అసెంబ్లీకి పంపించాలని బీఆర్ఎస్ నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి కోరారు. నల్లగొండ ఆర్డీఓ కార్యాలయంలో గురువారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల్లో తనకు అవకాశం కల్పిస్తే మొదటి సంవత్సరం స్థానిక ఎన్నికలు, మరో రెండేండ్లు కరోనాతో ఇబ్బంది పడ్డామని, తరువాత రెండేండ్లలోనే నల్లగొండ లో 1,400 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అందులో కొన్ని పూర్తయ్యాయని, మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. బీఆర్ఎస్‌ను అధికారంలోకి సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగుతాయన్నారు.

కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే పేదోడి కడుపు నింపడం కాదు స్కామ్‌ల చేస్తూ వారి కడుపులు నింపుకుంటారని ఆరోపించారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టి ఐటీ హబ్, మెడికల్ కళాశాల, బత్తాయి మార్కెట్ తెస్తానని ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. మాయ మాటలు చెబుతున్న నల్లగొండ ప్రజలు కోమటిరెడ్డిని ఐదేండ్ల క్రితం ఓడించి తరిమిస్తే భువనగిరికి పారిపోయి మళ్లీ డబ్బు సంచులతో వచ్చాడని అన్నారు. నల్లగొండ ఇండ్లు, ఖాళీ జాగాలు కబ్జాలకు గురికాకుండా ఉండాలంటే ప్రశాంతంగా, ఆహ్లాదకరంగా ఉంటూ, అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. అమరవీరుల ఆత్మార్పణం జరిగిందే కాంగ్రెస్ పాలనలో అని ఆ పాపం ముమ్మాటికీ కాంగ్రెస్‌దేనని విరుచుకుపడ్డారు.

### సాదాసీదాగా నామినేషన్

ఈనెల 20న సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఉండడంతో నల్లగొండ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థిగా కంచర్ల భూపాల్‌రెడ్డి సాదాసీదాగా తన రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఉదయం స్వగ్రామం ఉరుమడ్ల రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 9.20 నిమిషాలకు కుటుంబసభ్యులు, సోదరీమణులు మంగళహారతులు పట్టి విజయతిలకం దిద్దగా తల్లి కౌసల్య, సోదరుడు కంచర్ల కృష్ణారెడ్డి ఆశీర్వాదాలు తీసుకున్నారు. భూపాల్‌రెడ్డి వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు వెంటరాగా వీటీ కాలనీలోని వేంకటేశ్వర ఆలయంలో పూజలు చేసి పానగల్‌లోని ఛాయా సోమేశ్వరాలయంలో అభిషేకం చేసి ఆర్డీఓ కార్యాలయం చేరుకుని నామినేషన్లు దాఖలు చేశారు. అంతకుముందు మసీదు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి మత పెద్దల ఆశీర్వాదాలు తీసుకుని వేద పండితులు నిర్వహించిన ముహూర్తం ప్రకారం నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ ఎంపీపీ కరీంపాషా, జడ్పీటీసీ చిట్ల వెంకటేశం, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి, నాయకులు నిరంజన్‌వలీ, కంచర్ల కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, ఎంజీయూ పాలక మండలి సభ్యుడు బోయినపల్లి కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ తండు సైదులుగౌడ్, తీగల జాన్ శాస్త్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ కలీం, మాలె శరణ్యారెడ్డి, కటికం సత్తయ్యగౌడ్, బొర్రా సుధాకర్, బక్క పిచ్చయ్య, మామిడి పద్మ, సింగం రామ్మోహన్, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, ఫరీదుద్దీన్, మైనం శ్రీను, కౌన్సిలర్లు వట్టిపల్లి శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, మారగోని భవానీగణేశ్, అలకుంట్ల రాజేశ్వరి, మోహన్‌బాబు, కొండూరు సత్యనారాయణ, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీలు జిల్లపల్లి పరమేశ్, ఏనుగు వెంకట్‌రెడ్డి, రామగిరి శ్రీధర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్లు ఆలకుంట్ల నాగరత్నంరాజు, వంగాల సహదేవ్‌రెడ్డి, దోటి శ్రీనివాస్, కందుల రేణుక, తవిటి కృష్ణ, సందినేని జనార్దన్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, నేతి రఘుపతి, జమాల్‌ఖాద్రీ, శేఖర్ పాల్గొన్నారు.

## అభివృద్ధికి అండగా బీఆర్ఎస్‌లో చేరికలు

నల్లగొండ సిటీ, నవంబరు 9: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ భాగస్వాములు కావడానికి వివిధ పార్టీల నుంచి అనేక మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు , ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. కనగల్ మండలం ఎం.గౌరారం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు కాంగ్రెస్ నుంచి నల్లగొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సం దర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రవీందర్‌రావు మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో నాగులవంచ అర్జున్‌రావు, నాగలవంచ రవీంద్రరావు, నాగులవంచ తిరుపతిరావు, బీరెల్లి ఎల్లేశ్, బీరెల్లి శంకర్, బీరెల్లి సైదులు, బీరెల్లి భిక్షం,కన్నెబోయిన కృష్ణ యాదవ్, దుబ్బ రామకృష్ణ, అరుట్ల నాగరాజు, తరి బాలకృష్ణ, తరి శేఖర్ కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, సర్పంచ్ నాగులవంచ సులక్షణ శేఖర్‌రావు, సీనియర్ నాయకులు రవీందర్‌రావు, గ్రామశాఖ అధ్యక్షుడు అయితరాజు శంకర్, గోన రవీంద్రరావు,గోన శంకర్‌రావు పాల్గొన్నారు.

## 42.86 కోట్ల నగదు సీజ్

నీలగిరి, నవంబర్ 9 : జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చి న నాటి నుంచి ఇప్పటివరకు పోలీస్, ఎక్సైజ్ ఇత ర శాఖల ద్వారా రూ. 42.86 కోట్ల నగదు, మద్యం, బంగారం, వెండి, డ్రగ్స్ ఇతర వస్తువులను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో రూ. 3.63 కోట్ల విలువైన మద్యం, రూ.68. 95 లక్షల డ్రగ్స్, రూ.27.1 కోట్ల బంగారం, వెండి, రూ.19.76 లక్షల సామగ్రి, రూ. 22.830 వస్తువులను సీజ్ చేసినట్లు తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులకు సంబంధించి 221 కేసులను నమోదు కాగా 217 కేసులు పరిశీలించి క్లియర్ చేసి రూ.33.74 కోట్లు రిలీజ్ చేసినట్లు తెలిపారు.

## ఎంజీయూ బీఈడీ కరిక్యూలమ్‌లో మార్పులు

రామగిరి, నవంబర్ 9: ఉపాధ్యాయ శిక్షణ విద్యార్థులకు నైపుణ్యాల పెంపుకు ఎన్‌సీటీఈ ఆదేశాలతో 2023-24 విద్యా సంవత్సరంలో బీఈడీ కోర్సు కరిక్యూలమ్‌లో మార్పులు చేసినట్లు ఎంజీయూ అడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలోనే మారిన సిలబస్‌ను అన్ని కళాశాలలకు అందజేస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని బీఈడీ కళాశాలల ప్రిన్సిపాళ్లు గమనించి కొత్త సిలబస్‌కు అనుగుణంగా బోధన చేయాలని సూచించారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

తిప్పర్తి, నవంబర్ 9 : ప్రజాస్వామ్యంలో ఓటు విలువైందని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ సూచన మేరకు మండల కేంద్రం లో గౌతమ్ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు ను అభివృద్ధి,సంక్షేమం చేసే నాయకులను చూసి ఓటు వేయాలన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ ఆబేదాబేగం, ఆర్ఐ నరహరి, ఏఎస్ఐ రాంమూర్తి, ప్రిన్సిపల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమాచార పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ర్యాలీ

# బాలల హక్కులపై అవగాహన ఉండాలి

- న్యాయసేవా సంస్థ జిల్లా కార్యదర్శి దీప్తి



బాలల హక్కులపై అవగాహన కల్పిస్తున్న దీప్తి

నీలగిరి, నవంబర్ 9 : బాలల హక్కులు, చట్టాలు, విధుల పట్ల అవగాహన ఉండాలని జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి బి.దీప్తి అన్నారు. నల్లగొండ పట్టణంలోని బీసీ బాలికల హాస్టల్‌లో గురువారం రాష్ట్ర న్యాయ సేవా ప్రాధికార సంస్థ, జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సూచనల మేరకు విద్యార్థినులకు బాలల చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి రఘుపతి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నిమ్మల భీమార్జున్‌రెడ్డి, భరోసా సెంటర్ సీఐ అంజలి, వికాస తరంగిణి కార్యదర్శి వై.సుజాతరెడ్డి వార్డెన్ పి. మంగమ్మ ఉన్నారు.

# ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వర్తించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్




చండూరు ఆర్ఓ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

నకిరేకల్, చండూరు, నవంబర్ 9 : ఓపీఓలు ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఆర్ వీ కర్ణన్ సూచించారు. నకిరేకల్, చండూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాల యా లను గురువారం ఆయన సందర్శించారు. నామినేషన్ల ప్రక్రియ ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్ ద్వారా అభ్యర్థులకు నామినేషన్ వేయడంలో సందేహాలు ఉంటే క్లియర్ చేయాలని సూచించారు. అనంతరం మరియానికేతన్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో ఓపీఓలకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఓపీఓను వారి విధులపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజున ఓటు వేసేందుకు వచ్చిన తర్వాత ఓటర్‌ను గుర్తింపుకు ఎపిక్ కార్డు, ఎన్నికల సంఘం అనుమతించిన 12 గుర్తింపు కార్డ్‌లు చెక్ చేసి ఓటర్ జాబితాలో మార్క్ చేయాలన్నారు. అంతకుముందు చండూరు మండలం ఉడుతలపల్లి వద్ద ఏర్పాటుచేసిన ఎస్ఎస్‌టీ చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసి రిజిస్టర్‌లను తనిఖీ చేశారు.

## నామినేషన్ల వెల్లువ

- ఒక్క రోజే 87 మంది దాఖలు

నీలగిరి, నవంబర్ 9: అసెంబ్లీ ఎన్నికల్లో మొదటి అంకం నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగియనుంది. దాంతో గురువారం మంచి ముహూర్తం ఉండడంతో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇప్పటి వరకు 198 నామినేషన్లు రాగా, గురువారం ఒక్క రోజు 87 నామినేషన్లు దాఖలు అయ్యాయి. వీరిలో అత్యధికంగా స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీ ర్యాలీగా వెళ్లి సంబంధిత రిటర్నింగ్ అధికారి వద్ద నామినేషన్లు వేశారు. శుక్రవారం చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేసేందుకు అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. గురువారం దేవరకొండ నియోజకవర్గంలో ఏడుగురు నామినేషన్లు వేశారు. బీఆర్ఎస్ నుంచి రమావత్ రవీంద్రకుమార్, బీజేపీ నుంచి కేతావత్ లాలూనాయక్, ధర్మ సమాజ్ పార్టీ నుంచి రవినాయక్ గుగులోత్, వివిధ రాజకీయ పార్టీలు స్వతంత్రులుగా రమావత్ గోపాల్‌కృష్ణ, కర్ర లక్‌పతి, ముడావత్ సీతారామ్, కేతావత్ బాబు రామ్‌లు నామినేషన్లు దాఖలు చేశారు. నాగార్జునసాగర్ నుంచి పది మంది నామినేషన్లు దాఖాలు చేశారు. కాంగ్రెస్ నుంచి కుందూరు జైవీర్, కుందూరు జానారెడ్డి, బీఆర్ఎస్ నుంచి నోముల భగత్, బీజేపీ నుంచి కంకణాల నివేదిత వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్రులుగా నకిరేకంటి అన్నపూర్ణ బనావత్ బాలూనాయక్, దేవల్ల సుబ్బారావు, మామిడి సైదయ్య, మసున అనిత, వనం విజయ్‌కుమార్ నామినేషన్లు దాఖలు చేశారు. మిర్యాలగూడ నుంచి 16 మంది నామినేషన్లు వేశారు. బీఆర్ఎస్ నుంచి నల్లమోతు భాస్కర్‌రావు(నాలుగు సెట్లు), కాంగ్రెస్ నుంచి బత్తుల లక్ష్మారెడ్డి, బత్తుల మాధవి, సీపీఎం నుంచి జూలకంటి రంగారెడ్డి, డబ్బికార్ మల్లేశం స్వతంత్రులు వివిధ రాజకీయ పార్టీల నుంచి కోలా సైదులు, సయ్యద్ ఫరూక్, మధు సపావత్, వడ్లమూడి మహేందర్, పెద్ద అంజయ్య వజ్రగిరి, జిల్లా రవి, నందిపాటి జానయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు నామినేషన్లు వేశారు. నల్లగొండలో 15 మంది నామినేషన్లు దాఖలు చేశారు. బీఆర్ఎస్ నుంచి కంచర్ల భూపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీపీఎం నుంచి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బీజేపీ నుంచి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి పిల్లి రామరాజు, బీఎస్పీ నుంచి కోమటిరెడ్డి సాయితేజరెడ్డి, వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్రులుగా కోటి నేని, గుంటోజు వెంకటాచారి, జనిగల రాములు, పుల్లెంల శంకరయ్య, సయ్యద్ అఫ్రోజ్, గుడిపాటి సంజీవ, తవిటి సంతోష, పగడాల భిక్షపతి, మహ్మద్ నిస్సార్ నామినేషన్లు వేశారు. నకిరేకల్‌లో 7 నామినేషన్లు వేయగా అందులో బీఆర్ఎస్ నుంచి చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ నుంచి వేముల వీరేశం, వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్రులుగా కొమ్ము శోభారాణి, పెరిక వెంకటేశ్వర్లు, కదిరె కిరణ్‌కుమార్, యతాకుల వెంకన్న, ఫణికెర లోకేశ్ నామినేషన్లు దాఖలు చేశారు. మునుగోడు నుంచి 20 నామినేషన్లు దాఖలు అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి(రెండుసెట్లు), కాంగ్రెస్ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి(రెండు సెట్లు), సీపీఎం నుంచి దోనూరి నర్సిరెడ్డి, బీజేపీ నుంచి చల్లమల కృష్ణారెడ్డి (రెండు సెట్లు) వివిధ రాజకీయ పార్టీలు స్వతంత్రులుగా మునుగోడు మర్రి రామస్వామి, వంగాల వెంకట్‌రెడ్డి, జినుకల కృష్ణ(రెండు సెట్లు), ఏర్పుల గాలయ్య, నర్రి స్వామి(రెండు సెట్లు), రాపోలు సత్యనారాయణ, భూషిపాక వెంకయ్య, లింగాల శ్రీనివాస్, పల్లేటి వినోద్‌కుమార్, రాపోలు సత్యనారాయణ, చిలువేరు మల్లయ్య నామినేషన్లు దాఖలు చేశారు.